# వడగండ్లతో రైతులకు అపార నష్టం

## రైతులకు ఎకరాకు రూ.25వేల నష్టపరిహారం అందించాలి: ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి



### శివంపేట మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

**శివంపేట, ఏప్రిల్ 18 సిరి న్యూస్:**

వడగండ్ల వానతో కోతకు వచ్చిన పంట దెబ్బతిని రైతులకు అపార నష్టం జరిగిందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పిల్లుట్ల, కొత్తపేట, రత్నాపూర్, అల్లీపూర్ గ్రామాల పరిధిలో వడగండ్లకు దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే పరిశీలించి రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరుకాలం కష్టపడి పండించిన పంటలు కోత దశలో వడగండ్లతో నష్టపోవడం బాధాకరమన్నారు. బాధిత రైతులకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం పంటల బీమా డబ్బులు కట్టకపోవడంతో నష్టపోయిన రైతులకు ఒక్క రూపాయి కూడా రావడం లేదన్నారు.రైతులెవరూ అధైర్యపడొద్దని, రైతులకు నష్టపరిహారం అందించే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రైతుల పక్షాన పోరాటం చేస్తుందన్నారు. వ్యవసాయాధికారులు మండలంలోని ప్రతి గ్రామానికి వెళ్లి దెబ్బతిన్న పంటల వివరాలు సేకరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు త్వరగా నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణా గౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు పెద్దపులి రవి, సుగుణాశ్రీనివాస్, బొగ్గుల యాదగిరి, చింతస్వామి, హంసాన్‌పల్లి నర్సింహారెడ్డి, ఏవో లావణ్య, ఆర్ఐ కిషన్, ఏఈవో మౌనిక, దామోదర్‌రెడ్డి, సంద్ర సుదర్శన్ ఉన్నారు.

## నారాయణఖేడ్లో సిటీ స్కాన్ సెంటర్ సీజ్..

ఈసెంటర్‌నే సీజ్ చేయడమేంటని ప్రశ్న

**నారాయణఖేడ్ ఏప్రిల్ 18 (సిరి న్యూస్)**



నారాయణఖేడ్ పట్టణంలోని పంచగమ్మ కమాన్ వద్దనున్న సిటి స్కాన్ సెంటర్ ను డిఎంహెచ్వో డాక్టర్ గాయత్రీ దేవి,ఈ సిటి స్కాన్ సెంటర్ సీజ్ చేశారు. గత 2 సంవత్సరలుగా నడుస్తోంది. రెండు సంవత్సరాల నుండి లేని అనుమతులు ఇప్పుడు ఈ అధికారికి ఎలా గుర్తుకొచ్చయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నారాయణఖేడ్ పట్టణంలో ఇంకా కొన్ని అనుమతులు లేకుండానే నడుస్తున్నాయని వాటిపైన చేయని దాడులు ఈ ఒక్క సిటీ స్కాన్ సెంటర్ పైనే దాడులు చేయడంలో మర్మం ఏమిటో అని స్థానికులు అంటున్నారు. పెదరోగులవద్ద అధిక డబ్బులు వసూలు చేస్తున్న గుర్తుకురాని ఈ డిఎంహెచ్వో కు వారి మామూళ్ళు రాకపోవడంతో ఇలాంటి దాడులు గుర్తుకొస్తయని స్థానికులు ఆరోపిస్తున్నారు. నారాయణఖేడ్ పట్టణంలో చాలా అనుమతులు లేకుండా నడుస్తున్న హాస్పిటల్లు, స్కానింగ్ సెంటర్లు, వాటిపైన లేని చర్యలు దీనిపైనే తీసుకోవడంలో మర్మమేంటో అని అంటోన్న స్థానిక ప్రజలు.

## నర్సాపూర్ లో పిడుగుపాటుకు ఎద్దు మృతి

***ఝరాసంగం ఏప్రిల్ 18 సిరి న్యూస్:***



ఝరాసంగం మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. బలమైన ఈదుగాలు కారణంగా ఇంటిపైకప్పు రేకులు ఎగిరిపోవడంతో పాటు కొన్ని చోట్ల చెట్లు విరిగిపోయాయి. బొప్పన్ పల్లిలో విద్యుత్ స్తంభం విరిగి ఓ ఇంటిపై పడింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పిడుగుపాటుకు ఓ ఎద్దు మృత్యువాత పడిన ఘటన మండల పరిధిలోని నర్సాపూర్ గ్రామశివారులో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బసిరెడ్డి గాల్ రెడ్డి అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద మేతకోసం చెట్టుకు ఎడ్లను కట్టేశాడు. సాయంత్రం సమయంలో అక్కడ పిడుగు పడటంతో ఒక్క ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు రూ.80 వేల విలువ గల ఎద్దు చనిపోవడంతో తాను జీవనోపాధి కోల్పోయానని రైతు బోరున విలపించాడు. రైతు బసిరెడ్డి గాల్ రెడ్డి కి నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

## బిజెపిలో చేరికలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 18 ( సిరి న్యూస్ )**



బిజెపి రాష్ట్ర నాయకులు రాజేశ్వరరావు దేశ్ పాండే ఆధ్వర్యం లో ,సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు, గోదావరి అంజి రెడ్డి సమక్షంలో తమ్మి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎంపీటీసీ, దిలీప్ కుమార్ వార్డ్ మెంబర్, అరుణ్. ఓంకార్అ, భిలాష్ రెడ్డ,. శివకుమార్ చేరారు. వారిని గోదావరి అంజిరెడ్డి పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించిందికార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు దిస్ పాండే, ఉపాధ్యక్షులు ముత్తిరెడ్డి పోచారం రాములు, రామకృష్ణ . జిల్లా బీజేవైఎంఅధ్యక్షులు ప్రవీణ్‌యాదవ్ .నరేన్ దేశ్‌పాండే పాల్గొన్నారు.

## 21న జాబ్ మేళా

**సంగారెడ్డి, ఏప్రిల్ 18 ( సిరి న్యూస్ )**



డిప్లొమా పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ పి. జానకి దేవి ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో 5. కంపెనీలు ఎంఆర్ ఎఫ్ టైర్స్ డాక్టర్ రెడ్డీస్ లేబరేటరీ. మహేంద్ర అండ్ మహేంద్ర, ఈఎస్ఎస్ఏఈ. థింక్రాన్ ఐసిఎస్ సిస్టం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వైభవంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**సంగారెడ్డి, ఏప్రిల్ 18 ( సిరి న్యూస్)**




సంగారెడ్డి రాక్ చర్చ్ సంఘం లో ఎంతో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగాయి. ఈ ప్రత్యేక పండుగలకు వందలాదిగా భక్తులు పాల్గొని ప్రభువును పూజించారు ఏసుప్రభువు వారు కల్వరి సిలువలో మాట్లాడిన ఏడు ప్రత్యేకమైన మాటలను గూర్చిన ధ్యానాలు చేయటమే గాక సుమధుర సంగీత వాయిద్యాలతో గానాలు చేశారు. ఈ ప్రత్యేక పండుగ దినాన్న పాస్టర్ యేసు పాల్ మాటాడుతూ 20వ తేదీ ఆదివారం ఉదయం జరగనున్న ఈస్టర్ కార్యక్రమాలకు మంది రం సన్నద్ధమైందని తెలియజేశారు. వందలాదిగా భక్తులు రావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేకకార్యక్రమంలో బ్రదర్ రాజు,ప్రవీణ్, చిరం జీవి,సురేష్,సొలోమోను పాల్గొన్నారు. ఈస్టర్ పండుగ రోజున చిన్నపిల్లల నృత్యాలు మరెన్నో ప్రత్యేక ఉంటాయని తెలిపారు.